# బొప్పాయి క్యాలెండర్

## భూమి సిద్ధం చేసుకోవడానికి, పొలాన్ని దుక్కిదున్నే సమయములో,

**- ఎకరానికి:** 40 కేజీల వేరుశెనగ లేదా వేప గానుగ చెక్క నత్రజని పెరుగుటకు వెయ్యవలెను.

**- ఎకరానికి :** 2 కేజీల ట్రైకోడెర్మా విరిడి తెగుళ్ళు ఆశించకుండా ఉండటానికి వెయ్యవలెను.

**ట్రైకోడెర్మాను భూమిలో కలిపే విధానం :**

రెండు కిలోల ట్రైకోడెర్మావిరిడిని 80 కిలోల వర్మి కంపోస్టు, 20 కిలోల వేపపిండి మిశ్రమానికి కలిపి గోనె సంచి మీద పరచాలి. ప్రతి రెండు రోజులకు 2 శాతం బెల్లం నీళ్లను చిలకరించాలి. ఈ మిశ్రమాన్ని నీడలో ఉంచాలి. వారం రోజుల తరువాత ఆకుపచ్చని శిలీంద్రం వృద్ధి చెందుతుంది. ఈ మిశ్రమాన్ని ఎకరం పొలంలో తేమ ఉన్నప్పుడు ఆఖరి దుక్కిలో చల్లాలి.

వేపచెక్క, ఆముదం చెక్క, వేరుశెనగ చెక్కలపై ట్రైకోడెర్మా బాగా వృద్ధి చెందుతుంది. ముఖ్యంగా వేప చెక్కగాని, వేపపిండి గాని ట్రైకోడెర్మా వృద్ధికి బాగా అనుకూలం.

## మొక్క నాటే విధానం :

వరసకు, వరసకు మధ్య - 8 అడుగుల

మొక్కకి, మొక్కకి మధ్య - 6 అడుగులు

## పొలం చుట్టూ రక్షణ పంటగా కంది, మొక్కజొన్న, ప్రొద్దుతిరుగుడు చెట్లు వేయలెను.

**అంతర పంటగా - బంతిపూలు**

**- బంతి వరసలో ప్రతి పది అడుగులకు కంది, మొక్కజొన్న, ఆముదం చెట్లు మధ్యలో వేయవలెను.**

మొక్కని మొదటి వరసలో పైన పేర్కొన్న దూరంలో నాటాలి. రెండో వరుసలో సమాంతరంగా కాకుండా మొదటి వరుసలోని ఒక మొక్కకు రెండో మొక్కకు మధ్య భాగంలో నాటాలి.



## రెండు అడుగుల వెడల్పు, రెండు అడుగుల లోతు గల కాలువ త్రవ్వాలి.




స్టెప్ 1 :

2 అడుగుల లోతు తీసే కాలువలో మొదటి 2 అడుగుల మట్టిని ఒకవైపు వేయవలెను.

స్టెప్ 2 :

ఎకరానికి 200 కేజీల వేపపిండి, 200 కేజీలు ఆముదం పిండి మరియు 2 కేజీలు ట్రైకోడెర్మావిరిడి మిశ్రమం కలిపి కాలువలో వెయ్యవలెను.

స్టెప్ 3 :

మొదటి తీసిన 2 అడుగుల మట్టిని తిరిగి కాలువలో వేయవలెను

స్టెప్ 4 :

దుక్కి దున్నేటప్పుడు నేలను బట్టి 1 అడుగు నుండి 2 అడుగుల ఎత్తు బెడ్ (దిబ్బ) ఏర్పరచవలెను.

* రెండు, మూడు రోజులకు ఒక్కసారి బెడ్ (దిబ్బ) ను నీటితో తడపాలి.
* నర్సరీలోని మొక్కలను తిరిగి నాటేటప్పుడు ఫార్ములా ఎరువు మిశ్రమాన్ని ఆ మొక్క స్థిరంగా పెరిగేటందుకు ఉపయోగించాలి.
* మొక్కలను నర్సరీలో నెల రోజుల వరకు పెంచి నాటవలెను

***గమనిక : ఫార్ములా ఎరువులో వర్మి కంపోస్టు, పంచగవ్యం ట్రైకోడెర్మా, పుట్టగొడుగుల మిశ్రమం, వేపపిండి, ఆముదం పిండితో చేయబడినది. ఫార్ములా ఎరువు కావలసిన వారు ఈ క్రింది అడ్రసు నందు సంప్రదించగలరు ఆర్.వెంకటేశ్వరరావు, కుశలవ ఇంటర్నేషనల్ లిమిటెడ్, అడవినెక్కలం, ఆగిరిపల్లి మండలం, కృష్ణాజిల్లా ఫోన్ : 9849624311***

* నర్సరీలో మొక్క యొక్క వేర్లు బీజామృతముతో 30 నిముషాలు తడపడం వల్ల తెగుళ్ళ నుండి నిరోధించవచ్చు.
* ఆరు అడుగుల దూరంలో మొక్కను నాటి మొక్క చుట్టుతా తయారు చేసుకున్న ఫార్ములా మిశ్రమంతో కప్పి తరువాత మట్టితో మొక్కను బలంగా చేసుకోవాలి.

**కాండం కుళ్ళు తెగులు :**

**రెండు నెలల వరకు ఆవుపేడను మొక్క చుట్టుతూ ఈ క్రింది పేర్కొన్న విధంగా ఉపయోగించాలి.**

- ఎకరానికి 5 కిలోల ఆవుపేడ, 5 లీటర్ల జీవామృతం మరియు 250 గ్రా సున్నం.

## మొక్క క్యాలెండర్ :

| | |
|---|---|
| **(మొక్క నాటిన తరువాత)** | - ఎకరానికి 200 లీటర్ల జీవామృతం లేదా 3 లీటర్ల పంచగవ్యంను 100 లీటర్ల నీటితో కలిపి మొక్కలపై **పిచికారి** చేయవలెను. **(మొక్క పుష్పదశకు వచ్చే దాకా)** |
| **(మొక్క నాటిన 15 రోజుల తరువాత)** | - ఎకరానికి 200 లీటర్ల జీవామృతం లేదా 3 లీటర్ల పంచగవ్యంను 100 లీటర్ల నీటితో కలిపి మొక్కలకు డ్రిప్ ద్వారా అందిచవలెను. **(మొక్క పుష్పదశకు వచ్చే దాకా)** |
| **(మొక్క నాటిన 30 రోజుల తరువాత)** | - ఎకరానికి 200 లీటర్ల జీవామృతం లేదా 3 లీటర్ల పంచగవ్యంను 100 లీటర్ల నీటితో కలిపి మొక్కలపై **పిచికారి** చేయవలెను. **(మొక్క పుష్పదశకు వచ్చే దాకా)** |
| **గమనిక : ఎకరానికి - 6 పక్షి స్థావరాలు పెట్టవలెను** | |
| **(మొక్క నాటిన 45 రోజుల తరువాత)** | - ఎకరానికి 100 లీటర్ల నీటిలో 1 లీటరు జైమోసాల్ **పిచికారి** చేయవలెను. |
| **(మొక్క నాటిన 52 రోజుల తరువాత)** | - ఎకరానికి 200 లీటర్ల జీవామృతం లేదా 3 లీటర్ల పంచగవ్యంను 100 లీటర్ల నీటితో కలిపి మొక్కలకు డ్రిప్ ద్వారా అందిచవలెను. **(మొక్క పుష్పదశకు వచ్చే దాకా)** |
| **మొక్కనాటిన 67 రోజుల తరువాత)** | - 100 మి.లీ. కోడిగ్రుడ్డు-నిమ్మరసం అమినో ఆమ్లం ఎకరానికి **పిచికారి** చేయవలెను. |

| | |
|---|---|
| **(మొక్క నాటిన 74 రోజుల తరువాత)** | - ఎకరానికి 200 లీటర్ల జీవామృతం లేదా 3 లీటర్ల పంచగవ్యంను 100 లీటర్ల నీటితో కలిపి మొక్కలపై **పిచికారి** చేయవలెను.<br>**(మొక్క పుష్పదశకు వచ్చే దాకా)** |
| **(మొక్క నాటిన 81 రోజుల తరువాత)** | - ఎకరానికి 200 లీటర్ల నీమాస్త్రం మొక్కలపై **పిచికారీ** చేయవలెను. |
| **(మొక్క నాటిన 89 రోజుల తరువాత)** | - ఎకరానికి 200 లీటర్ల జీవామృతం లేదా 3 లీటర్ల పంచగవ్యంను 100 లీటర్ల నీటితో కలిపి మొక్కలకు **డ్రిప్** ద్వారా అందిచవలెను.<br>**(మొక్క పుష్పదశకు వచ్చే దాకా)** |
| **మొక్క నాటిన 96 రోజుల తరువాత)** | 200 ఎమ్.ఎల్. ఫిష్ ఎమైనో ఆమ్లాన్ని + 100 లీటర్ల నీటితో కలిపి ఎకరానికి **పిచికారి** చేయవలెను. |
| **(మొక్క నాటిన 103 రోజుల తరువాత)** | - ఎకరానికి 200 లీటర్ల జీవామృతం లేదా 3 లీటర్ల పంచగవ్యంను 100 లీటర్ల నీటితో కలిపి మొక్కలపై **పిచికారి** చేయవలెను<br>**(మొక్క పుష్పదశకు వచ్చే దాకా)** |
| **(మొక్క నాటిన 110 రోజుల తరువాత)** | - 5 లీ దశపర్ణి కషాయం 200 లీటర్ల నీటిలో ఎకరానికి **పిచికారి** చేయవలెను. |
| **మొక్క నాటిన 125 రోజుల తరువాత)** | ఎకరానికి 200 లీటర్ల నీటిలో 5 లీటర్ల పుల్లటి (మూడు రోజులు) బాగా పులిసిన మజ్జిగ మరియు 2 లీటర్ల కొబ్బరి నీటిని **పిచికారి** చేయలెను |
| **గమనిక : ఎకరానికి - 10 పసుపు రంగు జిగురు (క్రాప్ గార్డ్) పేట్లు లేదా డబ్బాలు పెట్టవలెను** | |
| **(మొక్క నాటిన 140 రోజుల తరువాత)** | - ఎకరానికి 100 లీటర్ల నీటిలో 1 లీటరు జైమోసాల్ **పిచికారి** చేయవలెను. |

| | |
|---|---|
| **(మొక్క నాటిన 155 రోజుల తరువాత)** | - ఎకరానికి 200 లీటర్ల జీవామృతం లేదా 3 లీటర్ల పంచగవ్యంను 100 లీటర్ల నీటితో కలిపి మొక్కలకు డ్రిప్ ద్వారా అందిచవలెను. **(మొక్క పుష్పదశకు వచ్చిన తరువాత ప్రతి 15 రోజులకు ఒకసారి)** |
| **గమనిక : పువ్వుఏర్పడుతున్నపుడు పంచగవ్యం గాని జీవామృతం గాని పిచికారి చేయకూడదు. వేడికి పువ్వు మాడిపోవును.** | |
| **(మొక్క నాటిన 170 రోజుల తరువాత)** | - ఎకరానికి 200 లీటర్ల జీవామృతం లేదా 3 లీటర్ల పంచగవ్యంను 100 లీటర్ల నీటితో కలిపి మొక్కలపై **పిచికారి** చేయవలెను. |
| **(మొక్క నాటిన 185 రోజుల తరువాత)** | - ఎకరానికి 100 లీటర్ల నీటిలో 1 లీటరు జిమ్‌సాల్ **పిచికారి** చేయవలెను. |
| **గమనిక : ఎకరానికి- 4 సోలార్ క్రిమి సంహారక దీపాలు పెట్టవలెను** | |
| **(మొక్క నాటిన 200 రోజుల తరువాత)** | - ఎకరానికి 200 లీటర్ల జీవామృతం లేదా 3 లీటర్ల పంచగవ్యంను 100 లీటర్ల నీటితో కలిపి మొక్కలకు డ్రిప్ ద్వారా అందిచవలెను. |
| **(మొక్క నాటిన 215 రోజుల తరువాత)** | - ఎకరానికి 200 లీటర్ల జీవామృతం లేదా 3 లీటర్ల పంచగవ్యంను 100 లీటర్ల నీటితో కలిపి మొక్కలపై **పిచికారి** చేయవలెను. |
| **(మొక్క నాటిన 230 రోజుల తరువాత)** | - 200 లీటర్ల నీటిలో 6 లీటర్ల దశగవ్యం ఎకరానికి **పిచికారి** చేయవలెను. |
| **(మొక్క నాటిన 245 రోజుల తరువాత)** | - పువ్వు కాయగా మారు దశలో లేదా / పొట్ట మీద ఉన్నపుడు<br>- ఎకరానికి 200 లీటర్ల నీటిలో 5 లీటర్ల పుల్లటి (మూడు రోజులు) బాగా పులిసిన మజ్జిగ మరియు 2 లీటర్ల కొబ్బరి నీటిని **పిచికారి** చేయలెను |
| **గమనిక : పింద దశలో ఉన్నప్పుడు ఎకరానికి- 5 ఫెర్మాన్ ట్రాప్స్ పెట్టవలెను** | |

| | |
|---|---|
| నీటి విడుదల పద్ధతి | - డ్రిప్ మూడు రోజులకు కాని ఐదు రోజులకు కాని అవసరాన్ని బట్టి వదలవలెను. |

**వివిధ రకాల చీడలు మరియు తెగుళ్ళు నివారణకు :**

**కాయపై తెల్లటి బూజు కనిపించినపుడు ఈ క్రింది కషాయాలను ఉపయోగించవలెను.**

ఒక లీరు కాటన్ ఆయిల్‌ను 100 ఎమ్.ఎల్ ఎమైల్‌స్ఫైర్ /సోప్ నీళ్ళను 100 లీటర్ల నీటితో కలిపి ఎకరానికి పిచ్చికారి చేయవలెను.

**పిండినల్లి :**

**మొక్క కాండముపై పిండినల్లి ఛాయలు కనిపించినపుడు ఈ క్రింది కషాయాలను ఉపయోగించవలెను.**

- 100 లీటర్ల నీటిలో 10 లీటర్ల జీవామృతం, 150 గ్రాములు సర్ఫ్ కలిపి మొక్కలపై పిచికారి చేయవలెను.

**కాండం కుళ్ళు తెగులు :**

**రెండు నెలల వరకు ఆవుపేడను మొక్క చుట్టుతూ ఈ క్రింది పేర్కొన్న విధంగా ఉపయోగించాలి.**

- ఎకరానికి 5 కిలోల ఆవుపేడ, 5 లీటర్ల జీవామృతం మరియు 250 గ్రా సున్నం.

**వేరుకుళ్ళు తెగులు :**

- ట్రైకోడెర్మా విరిడి, పంచగవ్యంను జీవామృతంలో కలిపి పిచికారి చేయవలెను.

| | |
|---|---|
| మల్చింగ్ | - కలుపు రాకుండా కుళ్ళిన వరిగడ్డి /వేప / గ్లైరిసీడియా కొమ్మలు సాళ్ళలో వేయాలి<br>- వచ్చిన కలుపును - మెషిన్‌తో కట్ చేసి, అక్కడే వేయాలి<br>- చెట్టు మొదలులో కొబ్బరి పీచు వేసుకుంటే నీటి చెమ్మను ఎక్కువ కాలం నిలుపుకోవచ్చు. |

గమనిక : **పైన తెలిపిన చేప ఎమైనో ఆమ్లాలు, కోడి గుడ్డు ఎమైనో ఆమ్లాలు, నిమ్మరసం ఆమ్లాలు, తయారు చేసుకొను విధానాన్ని ‘నోఫా’ వారి ‘కరదీపిక’లో చూడవచ్చు.**

**క్రిమి కీటకాల నుండి రక్షించుకోవడానికి ఈ క్రింది వాటిని ఏర్పాటు చేసుకోవాలి.**

ఎకరానికి **- 6 పక్షి స్థావరాలు (నెలకు)**

**- 10 పసుపు రంగు జిగురు పేట్లు లేదా డబ్బాలు పెట్టవలెను (4 నెలలకు)**

**- 4 సోలార్ క్రిమి సంహారక దీపాలు (6 నెలలకు)**

**- 5 ఫెర్మాన్ ట్రాప్స్ పెట్టవలెను (పింద దశలో)**

ఈ క్రింది తెలపబడిన కషాయాలు మొక్కలపై పిచికారీ చేయుడానికి ముందుగా తయారు చేసుకొని ఉంచుకొనవలెను

*దశపర్ణికషాయం తయారు చేసుకోవడానికి 3 రోజులు పడుతుంది.*

*చేప-బెల్లం ద్రావణం తయారు చేసుకోవడానికి 12 రోజులు పడుతుంది.*

*కోడిగ్రుడ్లు, నిమ్మరసం ద్రావణం తయారు చేసుకోవడానికి 12 రోజులు పడుతుంది.*

*నీమాస్త్రం తయారు చేసుకోవడానికి 3 రోజులు పడుతుంది.*

గమనిక :

**జైమోసాల్ ఉపయోగించు సమయం మరియు మోతాదు :**

*పైరు పూతకు వచ్చే సమయానికి ముందు ఒక దఫా ఎకరానికి 1 లీటరు ఆ తరువాత 15 రోజుల వ్యవధిలో మరొక దఫా ఎకరానికి 1 లీటరు చొప్పున పిచికారి చేయవలెను. జీవామృతం లేదా పంచగవ్యంతో అయినా కలిపి పిచికారి చేయవచ్చును.*

గమనిక :

**1)** జైమోసాల్, మారుతి ఎకోరైజా - వామ్, మారుతి అజోస్పైరిల్లమ్, మారుతి అజటోబాక్టర్, మారుతి ఫాస్ఫోబాక్టర్ మరియు సేంద్రీయ ఎరువులు *లభించు ప్రదేశము :*

***కె.సి.పి. షుగర్ అండ్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్***

***ఉయ్యూరు, కృష్ణాజిల్లా, ఫోన్ : 08676-232001, 9704456934***

*2)* *ఫార్ములా ఎరువు, పంచగవ్యం, జీవామృతం లభించు ప్రదేశము :*

***ఆర్.వెంకటేశ్వరరావు, కుశలవ ఇంటర్నేషనల్ లిమిటెడ్, అడవినెక్కలం, ఆగిరిపల్లి మండలం, కృష్ణాజిల్లా ఫోన్ : 9849624311***